# అత్తగారూ ఆవూ




భానుమతీ రామకృష్ణ

బాగా పాలిచ్చే ఒక మంచి ఆవును కొనాలని ఎంతో కాలంనుంచి మా అత్తగారి సంకల్పం... దానికోసం చాలా చోట్ల విచారించింది... చుట్టుపక్కల వూళ్లన్నీ గాలించింది... కాని ఆవిడకు నచ్చిన ఆవు దొరకలేదు... ఆవుముఖం లక్షణంగా లేదనో, పీలగా వుందనో, రంగు బాగా లేదనో, సుడులు బాగా లేవనో, పళ్లు మొలవలేదనో, వున్న పళ్లు వూడాయనో వంక దొరికేది. మొత్తం మీద అన్ని విధాలా నచ్చిన ఆవు ఆవిడకు కనుపించలేదు.

ఆర్నెల్ల క్రితం మా పక్కింటివాళ్లు బదిలీ అయి వెళ్లిపోతూ, వాళ్ల గేదెను అమ్మేందుకు వ్యవధిలేక మాకు వాళ్ల జ్ఞాపకార్థం, "ఉండనివ్వండి" అంటూ గేదెను మాయింటికి తోలి వెళ్లిపోయారు......ఆవు దొరక్కపోయినా, అనుకోకుండా అంతమంచి గేదె దొరికినందుకు మా అత్తగారు మహా ఆనందపడిపోయారు ... "ఇంకమీద ఆ పాలవెధవ దగ్గిర గేదెపాలు కొనే అవస్థ తప్పిపోయింది..." అంటూ మురిసిపోయింది...

కాని గేదెకు మేత ఏం పెట్టాలో, ఏమిటో మా అత్తగారికి బాగా తెలీదని మాత్రం నాకు బాగా తెలుసు...ఆవిడికి ఆవు సంగతి తప్ప గేదె సంగతి తెలీదు ... దానికి తగినట్లు మా తోటవాడికి పూలమొక్కల సంగతి తప్ప గొడ్డూ, గోదా సంగతి అసలు తెలీదు-పాలుపిండడం మాత్రం చాతవును నాడు.

"పోనీ మనపాలవాడినే కొద్దిరోజుల పాటు మన గేదెకు మేతాగీతా చూడమంటే ఒదిలిపోతుందిగా!"...అన్నాను మా అత్తగారికి సలహాయిస్తూ...

"హవ్వ..." అన్నారు మా అత్తగారు...పాడలిపోయాను—ఏం తప్పన్నానని...

"అదికాదే వాడిదగ్గర మనం పాలుకొంటం మానేశామనే కోపంతో గేదెకేదైనా మందూ, మాకూ పెట్టిచంపితే!...అన్యాయంగా చూస్తూ చూస్తూ, తెలిసి తెలిసి నోరులేని గొడ్డును తీసికెళ్లి పులినోటికందిస్తానంటావే!..." అంటూ నా తెలివితక్కువకు బాధపడ్డారు....

"మరి మనతోటవాడికి దానిమేత సంగతి తెలీదంటున్నారే!"...అన్నాను.

"ఆ వెధవకి తెలీకపోతే నాకు తెలీదనుకున్నావా?...అయినా అదేం పెద్ద బ్రహ్మవిద్యగనక!—మా పుట్టింటివాళ్లకు గేదె అచ్చిరాలేదనేగాని చిన్నప్పట్నించీ నేను ఆవుల్లోనే పెరిగాను...ఆవెంతో గేదంతా...దానిమేతెంతో దీనిమేతంతా...కాకపోతే ఆవుకంటే కాస్త అధికంగా తింటుంది గేదె...ఈ మాత్రానికే పాయి వాణ్ణొకణ్ణి అడగడం ఎందుకూ పన్లేనిపనీ!..."అంటూ కోప్పడ్డారు మా అత్తగారు....

సరే మనకెందుకొచ్చిందని వూరుకున్నాను.



పాలవాడొచ్చి గేదెను మాడాలని సంబరపడ్డాడు...మా అత్తగారు వీల్లేదుపొమ్మన్నది. వాడిని గేదె ప్రాంతాలకు కూడా వెళ్ళనివ్వకుండా, తనే స్వయంగా, స్వహస్తాలతో, మూడు పూటలూ దట్టంగా గేదెను మేపడం మొదలెట్టింది...

మొదటరెండురోజులూ పక్కింటివాళ్లిచ్చిన పాలకంటే చాలా ఎక్కువే యిచ్చింది...

మేమంతా మా అత్తగారికి జంతురక్షణ విషయంలో వున్న అనుభవానికి ఆశ్చర్యపడిపోతూ ఆమెను అభినందించాం...

"అంతేనే...ఏదైనా అంతే...పిండికొద్దీ రొట్టె..."అన్నారు మా అత్తగారు అలక్ష్యంగా చప్పరిస్తూ.

మర్నాడు గేదె ఒక్కసగం పాలు తగ్గించేసింది ... కారణం తెలీక బెంగాలు పడ్డారు మా అత్తగారు. ఆరోజంతా ఆలోచించి దానికి యింకా తిండి చాలేదని తీర్మానానికి వచ్చారు. వెంటనే పత్తిగింజలూ, సజ్జలూ, యింకా ఏవో తెప్పించారు బజార్నుంచి. అంతకుముందు గేదెకు వేస్తున్న, కందిపొట్టు, పెసరపొట్టు, గోధుంపొట్టు, సెనగపొట్టు, గానుగ చెక్క, తౌడు పచ్చిగడ్డి, ఎండుగడ్డి వగైరాలతో బాటు, పత్తిగింజలు రుబ్బి, సజ్జలు, ఉడికించి, మొత్తం అన్నీ కలిపి గేదె ఒద్దంటున్నా వినకుండా బ్రతిమాలి దాని కడుపు నిండా పట్టించారు.



# ★ అత్తగారూ, ఆవు నెం. 23 ★

మర్నాడు ప్రొద్దుటే పాలు పిండడానికి వెళ్ళిన తోటవాడిని ఒక్క తాపు తన్నింది గేదె. వాడి ముందుపళ్ళు రెండూ విరిగిపోయాయి. ఇహ దగ్గిరికెళ్ళినవాళ్ళందర్నీ వెనకాళ్ళతో ఝాడించి తన్నడం మొదలెట్టింది. మా అత్తగారు దానికి పెట్టిన యమ తిండియొక్క బలం ఆవిధంగా చూపిస్తోందనిపించింది... కారణం ఏమిటాని దూరంగా నిలబడి ఆలోచించడం మొదలెట్టారు.

గేదె కడుపు విపరీతంగా లావుగా వుంది... ఆయాసపడుతూంది... ఒకచోట నిలకడుండా చిందులు తొక్కుతోంది. దాని అవస్థ చూస్తే ఒకవేళ కడుపునొప్పితో బాధపడుతోందేమోనని అనుమానం కలిగింది నాకు. ఆ సంగతి చెప్పి చూశాను.

"ఛా వూరుకో...దృష్టి కళ్ళా నువ్వూనూ. గేదెకు తిండి ఎక్కువ కావడం ఏమిటే' తక్కువయిందని చెప్పు...అసలు యింతకూ ఆపాల వెధవ దిష్టి కొట్టింది దానికి" అన్నారు మా అత్తగారు.

"పాపం వాడు అసలు గేదెను చూడనే లేదుగా!" అన్నాను.

"చూడాలా! మనసులో ఏడ్చుకుంటే చాల్దూ!" అంటూ అది పాలవాడి మనోదృష్టి"ని తేల్చారు మా అత్తగారు...

వెంటనే ఒకవీశె మిరపకాయలూ, అరవీశె కర్పూరం, మానెడు ఉప్పూ ఒకపాతచీపురు కట్టా, వగైరా సేకరించి-దూరంనుంచే గేదెకు దిష్టి తీశారు...పాలవాడిని తిట్టుకుంటూ పటపట మెటికలు విరుస్తూ.

ఆ రాత్రే గేదె చచ్చిపోయింది.

ఈసంగతి విని పాలవాడు ఒకటే గోల "అయ్యో దానికి కొత్త యింగువా వెల్లుల్లి పాయలూ నూరి మింగిస్తే బతికేదమ్మగారూ. బంగారంలాంటి బర్రెను, తిండి ఎక్కువ పెట్టి పెద్దమ్మగారు చంపేశారమ్మా—" అంటూ ఏడ్చాడు—

"ఛా వెధవా నోర్ముయ్ ... మళ్ళీ ఆ మాటన్నావంటే పళ్ళురాల కొట్టిస్తాను... అసలు నీ దృష్టితోనే పోయిందది..." అంటూ పాలవాడిమీద మండి పడ్డారావిడ.

"ఒకవేళ వాడు చెప్పినట్లు మందూ మాకూ వేస్తే బతికేదేమో పాపం" అన్నాను భయపడుతూనే...

"ఆ-నా తలకాయ బతికేది ... ముందే చెప్పానుగదే!... మా పుట్టింటివాళ్ళ దగ్గిర్నుంచి చూస్తున్నాగా మనకు గేదె అచ్చిరాదు...అంతే" అన్నారు మా అత్తగారు.

మళ్ళీ పాలవాడిచ్చే పాలపాలబడ్డాము మేము. రాను రాను ఆవుపాలు కటిక నీళ్ళుగా తెచ్చి యిస్తున్నాడు. మూడు పూటలూ ఆవుపాల మీదనే ఆధారపడే మా అత్తగారు పాపం ఆ కటిక నీళ్ళు మింగలేక అవస్థపడ్డారు. ఏదో ఒక ఆవును వెంటనే కొనాలనే తీర్మానానికి వచ్చారు. ఈసారైనా పాలవాడి సలహా తీసుకుంటే మంచిదని తోచింది నాకు.

"అబ్బే-ఆవు సంగతి వాడికేం తెలుసునే!"...అన్నారు మా అత్తగారు చప్పరిస్తూ...

"ఎక్కడుందో విచారించమందాం-మనకు నచ్చితే కొందాం" ... అని మెల్లిగా నచ్చజెప్పాను... "సరే నీయిష్టం" ... అన్నారావిడ అయిష్టంగా.

సుమారుగా వుంటే చాలు. పాలుమాత్రం బాగా యిచ్చే ఆవు కావాలనీ ఎక్కడ దొరుకుతుందో వెంటనే చూడమనీ పాలవాడు రాగానే పురమాయించాను.

"ఎందుకూ! గేదెను చంపింది చాలక మళ్ళీ ఆవునుకూడా చంపదల్చుకున్నారా! అత్తా కోడలూ"? అన్నారు మావారు పైన బాల్కనీలో నిలబడి నవ్వుతూ—మా అత్తగారికి కోపం వచ్చింది ... పాలవాడు పక్కకు తిరిగి తలగుడ్డ చాటున నవ్వుకున్నాడు మావారి మాటలకు...

"చంపితే చంపాన్లేరా—ముంది నీళ్ళపాలు తాగలేక నేను చస్తున్నాను" అంటూ మా అత్తగారు విసుక్కున్నారు...

"సరే అయితే ఉండండమ్మగారూ, రేపు శుక్రవారంనాడు సంతకాడికెళ్ళి మంచి ఆవుగా చూసి పట్టుకొస్తాను" అన్నాడు పాలవాడు.

"ఛా ఛా—ఈ వూరు సంతలో మంచి ఆవు ఎక్కడ దొరుకుతుందిరా నీముఖం. మీకు మంచి ఆవు కావాలంటే ఒకచోట దొరుకుతుంది" అన్నారు మావారు—మా అత్తగారి ప్రాణం లేచొచ్చింది.

"ఎక్కడ్రా"? అన్నారు మా అత్తగారు పైకి చూస్తూ.

"చెప్తాను—కాని ఖరీదెక్కువ—అంతే కాదు. దానికి టైముప్రకారం మేతాగీతా వెయ్యాలి. లేకపోతే ప్రయోజనంలేదు—అదంతా దొడ్ల సమాచారం ... సీమావులు అక్కడ వుండేవన్నీ—"

"ఏ ఆవు అయితే నేమిట్రా, వేళకింత మేత వెయ్యాలంటావు. అంతేగా! వేస్తాను. ఆవును పెంచడం నాకలవాటేలే" అన్నారు మా అత్తగారు.

అబ్బే—నువ్వు పెంచడం గించడం పనికి రాదు. దానికి ప్రత్యేకంగా ఓ మనిషిని పెడతానంటేనే చెప్తాను." అన్నారు మావారు వాళ్ళ అమ్మను ఏడిపించడానికి—

"సరే అట్లాగే చేద్దాంలే ...ముందా ఆవు

ఎక్కడుందో చెప్పు"—అన్నారు మా అత్తగారు—

"ఇక్కడికి యిరవై మైళ్ళ దూరంలో, యాభై ఎకరాల స్థలంలో, కొత్తగా ఒక 'ఫారమ్' 'ఓపెన్' చేశారు. అక్కడ కొన్ని వందల ఆవులూ, ఎద్దులూ, గేదెలూ, దున్నపోతులూ దొరుకుతాయి..." అని మా వారు చెబుతూంటే పాలవాడి చెవుల్లో అమృతం పోసినట్లయింది...

"అబ్బో! అబ్బో! కొన్ని వందల గొడ్లే! అయితే అసోటు యింద్రలోకం లాగుంటదన్నమాట...అయితే యీరోజే ఆడికెళ్ళి ఓ మంచి ఆవును సూసి పట్టకొస్తా సామీ" అన్నాడు పాలవాడు హుషారుగా తలగుడ్డ చుట్టుకుంటూ—

"నువ్వెక్కడికిరా మాటకుముందు అపశకునంలాగా!... నేను వెళ్లి చూస్తాలే" అన్నారు మా అత్తగారు—

"నువ్వెందుకమ్మా వెళ్ళడం!—యాభై ఎకరాల స్థలంలో, అన్ని వందల పశువుల్లో, నీకు నచ్చిన ఆవు ఎక్కడుందో తిరిగి వెదకడం మాటలా! నా మాటవిని వాణ్ణి వెళ్ళనీ" అన్నారు మా వారు.

'వాడు వెళ్తే ఎట్లారా! నాకు నచ్చిన ఆవు ఏదో వాడికెట్లా తెలుస్తుంది! నా కంటితో గదా చూడాలంటున్నాను."

అవసరంలేదమ్మా—అక్కడుంటే ఆవులన్నీ మంచి ఆవులే—నీకెలాంటిది కావాలో వాడికి గుర్తులు చెప్పి పంపించు. వాడికీ ఆవుల సంగతి గేదెల సంగతీ తెలుసుగా!" అన్నారు మావారు.

'చూడండి సామీ—మరీ యీ పెద్దమ్మగారు నన్ను అసలు ఏమీ తెలవని గాడిద కింద కట్టేసింది. ఆవు నాకచ్చి రాలేదన్న మాటేగాని సిన్నప్పటాల్నుంచి గొడ్లతో పుట్టి గొడ్లతో పెరిగాను—ఏ గొడ్డు ఎట్టాంటిదో నాకు తెల్సు—నా సంగతి గొడ్డుకు తెల్సు" అన్నాడు పాలవాడు మా వారి అసరా చూసుకొని కొంత ధీమాగా.

"ఇంకెందుకురా! అక్కడ ఫారమ్ మేనేజరుగా వున్నది నా 'ఫ్రెండే'—వాడూ నీలాగే గొడ్లతో పుట్టి, గొడ్లతో పెరిగిన సరంగొడ్డు. వాడికో ఉత్తరం రాసిస్తాను తీసికెళ్లివ్వు-అక్కడుంటే వాటిలో మంచి ఆవుగా చూసి మనకి పంపిస్తాడు" అన్నారు మావారు-

"అయితే సిక్కేలేదు-అటనే చెయ్యండి సామీ-అయితే ఎప్పుడెల్లమంటారు సామీ?" అన్నాడు పాలవాడు-

"అదంతా నాకు తెలీదు. పెద్దమ్మగార్నడుగు"-అంటూ మావారు లోపలికెళ్లిపోయారు.

"మరి యీపూటే ఎళ్లమంటారా పెద్దమ్మగారూ?" అన్నాడు పాలవాడు.

"ఈపూట ఎట్లా వెళ్తావురా యింకా చవితి మిగులుంటేనూ? - పన్నెండుగంటల తర్వాతగాని పంచమి ఘడియలు రావు-మధ్యాన్నించి వెళ్లు" అన్నారు మా అత్తగారు-

"సరే అయితే అట్టనే కానీయండి—అంటూ పాలవాడు గేదెల్ని తోలుకుని యింటికి వెళ్లిపోయాడు-

మధ్యాహ్నం రెండుగంటలకంతా వచ్చేశాడు పాలవాడు-ఎర్రపంచ, పచ్చచొక్కా, ఊదారంగు తలగుడ్డతో పూలరంగడిలాగా ముస్తాబైవచ్చాడు—వాడి వెనకాలే వాడి యిద్దరుపెళ్లాలూ వచ్చారు - చిలకపట్టుచీర కట్టి, సిగనిండా పూలుచుట్టి, నోటినిండా తాంబూలం బిగించి ముసిముసినవ్వుల్లో సీతాకోక చిలకల్లాగా వచ్చి, వాకిట్లో వున్న బెంకాయచెట్ల చాటున వాళ్లిద్దరూ దొబూచులాడడం మా అత్తగారి కంటపడ్డది...

"వాళ్లెక్కడికిరా! వాళ్ళిద్దర్నీ తీసుకొచ్చావెందుకూ?" అన్నారు పాలవాడి మీద మండిపడుతూ...

"మేంగూడావొచ్చి చూస్తావంటూ ఎంటబడ్డారండమ్మగారూ" అన్నారుసిగ్గుపడుతూ పాలవాడు.

"పాపం వాళ్లనుకూడా తీసుకెళ్లనీయమ్మా. తీసుకెళ్ళరా, నీ యిద్దరుపెళ్లాల్నీ కూడా తీసుకెళ్లు...తస్సాదియ్యా భాగ్యమంటే నీదిరాభాగ్యం... ఈకాలంలో ఇద్దరుపెళ్లాల్ని ఒక్కమాటమీద లాక్కొస్తున్నావంటే నిజంగా నువ్వురా "హీరో"వి. అనుభవించు అనుభవించు" అంటూ హుషారుగా నవ్వుతూ మావారు పాలవాడి అదృష్టానికి లోలోపలే ఈర్ష్యపడ్డారు...నాకు నవ్వొచ్చింది...నా మీద మా వారికి కోపం వచ్చినప్పుడంతా "వెధవ పాలవాడికి యిద్దరు పెళ్లాలు..." అంటూ వుంటారు. పాలవాడిని చూస్తే మా వారికి ఈర్ష్య, వాడి యిద్దరి పెళ్ళాల్ని చూస్తే మా అత్తగారికి ఒళ్లుమంట. పాలవాడి యిద్దరు పెళ్ళాలూ నవ్వుతూ పేల్తూ ఒద్దిగ్గావుండడం మా అత్తగారికి కొంచం గూడా నచ్చలేదు... "యిదేం విడ్డూరమే!—నేనెక్కడా చూళ్లేదూ!...సవతులన్న తర్వాత పోట్లాడుకోవద్దూ!—మీరిద్దరూ ఒక్కరోజూ పోట్లాడుకోరేం!" అని అడిగేది మా అత్తగారు...

"పోట్లాటెందుకమ్మగారూ!-మా యక్క నన్ను బాగానే సూసుకుంటది..." అనేది చిన్నది; "పోట్లాటెందుకమ్మగారూ! మా సెల్లె బాగనే సూసుకుంటది నన్ను...అనేది పెద్దది....

వాళ్లిద్దరూ అవినంగా ఒక్కమాటమీద ఒద్దిగ్గా నిలిచి ఒకళ్లమీ దొకళ్లు ఆప్యాయం ఒలకబోసుకోడం, మా అత్తగారి ఒళ్లుమంటకు మరికొంత కారణమైంది...ఎట్లాగయినా వాళ్లిద్దరూ పోట్లాడుకుంటే చూడాలని తన శాయశక్తులా ప్రయత్నించారు...వాళ్లిద్దరూ పోట్లాడుకోకపోగా "మీకిదేం బుద్ధి పెద్దమ్మగారూ!" అంటూ ఒకసారి మెత్తగా చీవాట్లు పెట్టారు.... దాంతో వాళ్ళిద్దర్నీ చూస్తే మా అత్తగారికి అరికాలిమంట


"అయితే యిద్దరు పెళ్లాల్నీ వెంటేసుకెళుతున్నావే. మరిసాయంకాలం పాలెవరు పిండుతారు!...అన్నారు వాడి పెళ్లాల వైపు కొరకొరచూస్తూ.

"మా తమ్ముడికాడ చెప్పొచ్చామమ్మగారూ. ఆడు తోలుకొచ్చి పిండుతాడు" అన్నాడు గోపాలవాడు.

"సరే అయితే వెళ్లి రా-తీరా. అక్కడికెళ్ళింతర్వాత నీయిద్దరి పెళ్లాల్నీ చూసుకుంటూ మా ఆవు సంగతి మర్చిపోవాక. మంచి ఆవుగా చూసియిమ్మని అబ్బాయి స్నేహితుడితో చెప్పు-నల్లటి బొడిలుంటే ఆవు క్షేమం-ఒక యీత రెండీతలకంటే ఎనవేసింది మనకొద్దు-పళ్లుఎన్ని మొల్చాయో



# అత్తగారూ...



బసవన్న — శంఖం. చినవీరయ్య, పేరాల.

మూడు—కొన్ని ఆవులు గాడిదల్లా వదుస్తాయి. వడక జూడు. అన్నిటికంటే ముఖ్యమైందాని ముఖం ఖళీగా వుండాలి తెలిసిందా? అదే యింటికి లక్ష్మి" అంటూ ఆవుకోసం డబ్బూ, మా వారిచ్చిన ఉత్తరం రెండూ పాలవాడిచేతికిచ్చి పంపించేశారు.

రాత్రి బాగా ప్రొద్దుపోయి వచ్చాడు పాలవాడు—యిద్దరు పెళ్ళాల్నీ యింటి దగ్గర ఒదిలేసి సంతోషంగా హుషారుగా వస్తున్న వాణ్ణి చూసి, "ఏంరా? యింతకీ వెళ్ళిన పని అయిందా?" అన్నారు గరండాలో కాలు వేస్తూ మా అత్తగారు.

"ఆ ఎల్లుండి శుక్రవారం నాడు యిరవై మూడో నెంబర్ని మనింటికి తోలుతున్నారు" అన్నాడు పాలవాడు.

"యిరవై మూడో నంబర్ని మనింటికి తోలుతున్నారా! అవును... కాదూ!...... అన్నారు మా అత్తగారు ఆశ్చర్యపోతూ.

"అవునమ్మగారూ అవునే... అడంత నెంబర్ల 'షిపం'-ఫలానా ఆవు, ఫలానా బర్రె అంటే వాళ్ళకు తెలవదు. ఫలానా నెంబరంటేనే ఎంటనే తెలుసది. ఒక్కో గొడ్డును కట్టేసిన చోట్నే దాన్నెంబరు రాసిపెట్టేరు...అబ్బో ఏం చెప్పమంటారు పెద్దమ్మగారూ...అగొడ్లకి యింద్రభోగంలా గా జరుగుతున్నారు...ఎమి తిండి ఏమి మేత..."

"అది సరే—పోయిపోయి ఇరవై మూడో నెంబరావునే ఎందుకు తీసుకున్నావు—అంతకంటే మంచి నెంబరు దొరకలేదూ"...అన్నారు మా అత్తగారు తన ఆమోదం లేకుండా వాడు ఏరిన నంబరు చెప్తది [illegible] అన్న ధోరణితో.

"అయ్యో నెంబరెదైతే ఏంటమ్మగారూ! అలా ఆవు మీకు దొరుకుద్దాం అయ్యగారిచ్చిన ఉత్తరం తీసికెళ్ళి ఆమేనేజయ్యగారికిచ్చా—ఎంటనే సన్నాయన సెంటబెట్టుకొని ఆడున్న ఆవులన్నిటిన్నీ సూపాడు—ఆటిల్లో 'సక్కని సుక్క' మనావు"—అని పాలవాడు చెప్తూంటే సంతోషంతో మా అత్తగారి ముఖం వికసించింది.

"అయితే ఇంతకూ సుడీ గిడీ చూసి తీసుకున్నావా!" అన్నారు.

"ఆ బ్బే—మాట్టాడకూడదు—సుడీ లేదు, పాడీ లేదు. సుద్ధంగా వుందావు" అన్నాడు పాలవాడు.

'నల్లపాడలా! తెల్లపాడలా!' అన్నారు మా అత్తగారు.

"నల్లపాడలు, తెల్లపాడలు, ఎర్రమచ్చలు, పసుప్పచ్చ గీరలు, ఆకుపచ్చ చారలు, పొగాకు రంగు సెవులు, బూడిద రంగు మొకం, అదేదో రంగులో వుందమ్మగారూ తోకా..."

"ఒరి నీతోకదొంగల్లోలా... యిన్ని రంగులుంటాయట్రా ఒక ఆవుకు'?... అన్నారు మా అత్తగారు ఆశ్చర్యపోతూ.

"అయ్యో అది ఆవుగాదమ్మ సుందరంగుల సిలకంటేనమ్మండి...పూటకి అయిదు మానికల పాలిస్తదంట..."

"ఏమిట్రా? పాలా, పంచితమా?... అన్నారు మా అత్తగారు హడలిపోయి...

"పాలేనమ్మగారూ"...అంటూ పాలవాడు తలగుడ్డచాటున నవ్వాపుకోలేక చచ్చాడు...

"యిదెక్కడి విడ్డూరంరా! ... పూటకు అయిదు మానికలా! అయితే రోజుకు పది మానికెలన్నమాట.. నేనెక్కడా విన్లేదే!.." అంటూ ఆశ్చర్యంతో మా అత్తగారు దవడలు నొక్కుకున్నారు...

"అదంతా దొర్లతర్పీదు మీకు తెలవదు లెండి పెద్దమ్మగారూ...ఆడ యింకో సంగతి విన్నారా? ఒక్కో గొడ్డును రోజుకు అయిదారుమూట్లు పిండుతారంట..."

'హారియ్యో! హారియ్యో... యిదేం అన్యాయంరా!...అవెట్లా యిస్తాయి...వీళ్ళెట్లా పిండుతారూ..."

"ఆసంతా అంతేనమ్మగారూ. ఆడుంటే గొడ్లని 'రూలుసుల' మీద నడిపిస్తారంట... ఏ బర్రె కెన్ని సెల్లుమూలో, ఏ ఆవు ఎప్పుడు దూడనేస్తదో, వాళ్ళకాడ యివరంగా రాసి వుంటయ్యంట ... ఆ రాసీసు వాడు ఆవుకాడికెళ్ళి "దూడనెయ్యి" అంటే ఎంటనే ఏస్తదంట ... 'యీయాళ ఒద్దులే' అంటే, యీనబోయే పురుడా మానేస్తదంట... అయిగొడ్లుగాదంమ్మగారూ గొడ్లుగాదు—మణుసులు" అంటూ పాలవాడు ఆనందపడిపోయాడు.

"ఎట్లారా! ఏమిటో మొత్తానికి గానగా సెవుంది...అయితే యింతకూ మన ఆవుకేం దూడరా!...అన్నారు మా అత్తగారు.

"మనావింకా దూడేయ్య లేదమ్మగారూ నిండు సూలావు మారి..." అన్నాడు మురిసిపోతూ...

"ఏమిటీ! పోయి పోయి సూలావునా కొనుక్కొచ్చావు! ఒరినీ తెలివి మండిపోనూ. శుభమా అంటూ దూడతో రాకుండా, సూలావు నెట్లా యింటికి తోలమనావురా! ఇందుకేనా నిన్నూ నీ యిద్దరు పెళ్లాల్నీ పంపింది" అంటూ మా అత్తగారు అమాంతం పాలవాడిమీద విరుచుకుపడ్డారు...

వాడు భయంతో ఒణికిపోయాడు.

"ఇంక పదిరోజుల్లో దూడనేస్తది గనక తోలుకెళ్ళొచ్చని ఆ మేనేజరయ్యే సెప్పాడమ్మగారూ...

"మేనేజరయ్యగారు వాడి తాతచెప్పినా ఆసూలావు నాకక్కరేదు. మాకచ్చిరాదు.. అసలు ఏకుతూ ఏకుతూ అపశకునంలాగా నీ యిద్దరి పెళ్లాల్నీ వెంటేసుకెళ్ళినప్పుడే అనుకున్నా...దానికి తగినట్లు యిరవై మూడో నెంబరే దొరికింది నీకు...పాడు నెంబరు. అచ్చిరాని నెంబరు"

"మరిప్పుడేం చెయ్యమంటారు పెద్దమ్మగారూ ... ఈ సంగతి యివరంగా ముందే మా కాడ కనుక్కుకుండా ఎళ్లి తెలివి తక్కువ పనిచేశానే" అంటూ బాధపడ్డాడు.

"యింకా నీ కెక్కడేస్తుందిరా తెలివి... యిదరు పెళ్లాల్ని కట్టుకున్న తర్వాత... నిన్ను పంపడం మా బుద్ది తక్కువ... [illegible] వెళ్ళి యిచ్చిన డబ్బువాపసు తీసుకురా" అన్నారు మా అత్తగారు ఖండితంగా.

"అయ్యోరామా...యిప్పుడు నే వడిగితే యిస్తారో యియ్యరో...ఎందుకైనా



## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము. ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధివిక్షేపములు, లాటరీ, ఆకస్మిక ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా రూసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పీ. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూర్తిపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రెసు ఇంగ్లీషులో వ్రాయుండి

Pt. DevDutt Shastri. Raj Jyotishi (WP 13) Jullundur City



అందమునకు - ఆకర్షణకు - సరియైన ధరకు

ప్రఖ్యాతి గాంచిన "శాంసన్సు" గుడ్డల నే అడగండి.

రిజిస్టర్డు SAMSONS DRESSES ట్రేడ్ మార్కు

సంక్రాంతికి — అన్ని క్రొత్త రకములే దగ్గరలోని డీలరువద్ద చూడండి.

వ్యాపార షరతులకు:— గొల్లపూడి బ్రదర్సు

సత్యనారాయణపురం : : విజయవాడ-2.



మీరు చదివినారా?

వెల్లండ ప్రభాకరామాత్యుని

## ఆముక్తమాల్యద పర్యాలోకనము

డెమీ ఆక్టేవో 308 పుటలు. వెల రూ. 6/- పోస్టేజి అదనము.

పదిహేను ప్రకరణములలో చక్కని సాహిత్యవిమర్శ ఆముక్తమాల్యదపై ఇదే మొదటి విమర్శ. ఆరు పేపరుపై ముచ్చటైన అజంతా ప్రెస్సు ముద్రణము. పలువురు పండితుల, పత్రికల ప్రశంసల నందినది. ఇంగు పట్టపరీక్షలకు సమాధానములు కలవు. కళాశాలలోను, ప్రతి గ్రంథాలయమున ఉండదగినది. ప్రభుత్వ విద్యాశాఖాధికారిచే గ్రంథాలయముల ఉపయోగ నిమిత్తము సిఫారసుకూడ చేయబడినది.

ప్రతులకు:

ఆంధ్ర ప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు

రాష్ట్రపతి రోడ్డు - శికింద్రాబాదు-3.


# అత్తగారూ...

మంచిది అయ్యగార్ని కూడా ఓపాలి అడిగి సెప్పండమ్మగారూ..."

"పోనీ ఓపని చేసే!.. దూడను వేసిందాకా ఆవు వక్క డే వుంచి దూడను వేసిం తర్వాత పంపమంటే పంపుతారా?" అన్నాను నేను కలగజేసుకుని

పాలవాడి ప్రాణం లేచొచ్చింది...

"ఓ పంపుతారండమ్మగారు... అట్ట పంపకపోతే ఆవు మనకొద్దం టేసరి... ఎటుతిరిగీ పదిరోజుల్లో దూడనేస్తదన్నాగు ...అటెయ్యకపోతే మేనేజరయ్య దగ్గరుండి దూడ్ణే పిస్తానన్నాగు..."

"మేనేజరయ్య దూడని వేయిస్తాడో, వేస్తాడో నా కనవసరం... పైయొచ్చే శుక్రవారం నాటికై నా ఆవు దూడతో సహా యింటికి రావాలి. అంతే...యీ సంగతి చెప్పువాళ్ళతో..." అన్నారు మా అత్తగారు....

"అట్టనే సెప్తా పెద్దమ్మగారూ—రేపు సందకాడే ఎల్లా...' అంటూ పాలవాడు తలగుడ్డలో దాచిన రసీదూ, మిగతా సబ్బా భయభక్తుల్లో మా అత్తగారి చేతులో పెట్టి బ్రతుకు జీవుడా అంటూ వెళ్ళిపోయాడు.

*  *  *

పైయొచ్చే శుక్రవారం నాడు ఆవొస్తుందని మా అత్తగారు గొడ్లకొట్టం అంతా శుభ్రం చేయించారు. నా చేత ముగ్గు వేయించి, గుంజకు పసుపుకుంకం కూడా పెట్టించారు. తోటవాడిచేత మామిడితోరణాలు కట్టించారు.

ఇంతా జేసి శుక్రవారంనాడు ఆవు రాకపోగా పాలవాడు కూడా రాలేదు...ఇంక మా అత్తగారు ఒళ్ళు తెలీని కోపంతో ఇల్లంతా తిరిగారు. పాలవాడు ఆరోజు కనిపిస్తే మా అత్తగారు వాణ్ణి నమిలి మింగేస్తారనిపించింది. వేళ మంచిది. వాడు ఆరోజూ, మర్నాడు కూడా రాలేదు. కారణం తెలీక వాడింటికి కబురు పెట్టాం. ఇలు తాళం వేసుంది. గురువారంనాడు రాత్రికిరాత్రే యింటిల్లపాదీ ఎక్కడికో వెళ్ళిపోయారని ఇరుగు పొరుగువాళ్ళు చెప్పారట మా తోటవాడికి. ఇహ మా అత్తగారికి పూనకం వచ్చింది. పాలవాణ్ణి చెడామడా తిట్టడం మొదలెట్టారు.

"నే నప్పుడే చెప్పాను వాడు ఒట్టి దొంగవెధవని...యిట్లా పరారవుతాడని నాకు ముందే తెలుసునే"...అన్నారు...త్రికాల జ్ఞానం గల మా అత్తగారు.

ఇరుగు పొరుగువాళ్ళంతా మా యింటికి ఆవు వచ్చేసిందనుకుని, జున్ను పాలకోసం, ఆవు పంచితంకోసం మా అత్తగారికి కబురు [illegible] మొదలెట్టారు. పాలవాడు మా అత్త

గారికి భయపడి దేశాంత్రం పోయాడని మా వారికి తెలిసింది.

"పాపం వాడు మాత్రం ఏం చేస్తాడు'... మీ ఆవు బాధ పళ్ళేక ఏనుయ్యో, గొయ్యో చూసుకోనుంటాడు"...అంటూ వాడి మీద జాలిపడ్డారు.

మావార్ని ఆవు సంగతి ఫారమ్‌కు టెలిఫోన్ చేసి కనుక్కోమని చెప్పారు మా అత్తగారు. టెలిఫోన్ చేస్తే మేనేజరి రూమ్లో లేడు. మిగతా వివరాలు మనిషి రాంది మాకు తెలీవన్నారు... మేనేజరో, పాలవాడో ఎవరో ఒకరు వచ్చిందాకా ఆగమని మావారు సలహా యిచ్చారు. మా అత్తగారు ఒక్కరి సలహా వినదల్చుకోలేదు...వెంటనే బయల్దేరారు. ఆవు సంగతి తేల్చుకొస్తానంటూ... దూడను వేసికావలే, వెయ్యకున్నావలే తక్షణం ఆవును యింటికి తోలమని చెప్తానంటూ తోటవాడిని తోడుపిల్చుకుని కార్లో బయల్దేరి వెళ్ళిపోయారు.

ఆమె అటు వెళ్ళగానే పాలవాడొచ్చాడు. "ఏంరా ఎక్కడకుపోయావు "అన్నాను. వాడు కండ్లు తుడుచుకుంటూ, "ఏం చెప్పేదమ్మగారూ! పక్కవూళ్ళో మా అన్నకు కాస్తా డేంజర్ గా వుందని అర్ధరాత్రికాడ తంతికొట్టారు...రాత్రి రాత్రికే ఎళ్ళాం - అడ మా అన్నకి అయిదుగురు పిల్లలు-తల్లి లేనోళ్ళ-అళ్ళను సూట్టానికి చూడానికి నా యిద్దరు పెళ్ళాల్నీ, తమ్ముణ్ణి గూడా తీసుకెళ్ళా...యిప్పుడు మా యన్నకి కాస్త కుదురుగా వుంది...పిల్లల్ని సూసుకోటానికి పెద్దదాన్ని ఆడేవుంచి, చిన్నదాన్ని మాత్రం తీసుకొచ్చా... తమకి పాలకి కాస్తా యిబ్బందయి వుంటది......అర్ధరాత్రి కాడ యింటికొచ్చి మిమ్మల్ని నిదర్లేపి యీ సంగతి సెప్పడం బాగుండదని అట్టనే ఎల్లిపోయానమ్మగారూ......" అంటూ వాడి గాధ చెప్పుకున్నాడు—

"అయితే ఆవింకా రాలేదా అమ్మగారూ" అన్నాడు పెద్దమ్మగారి కోసం నాలుగు వైపులా వెదుకుతూ...

"రాలేదురా ... యిప్పుడే పెద్దమ్మగారు వెళ్ళారు...మా ఆవునైనా వెంటనే యింటికి తోలమని చెప్పిరావడానికిట—"

"అదేంటి చిన్నమ్మగారూ ?...సూలావు మాకచ్చిరాదన్నారుగా పెద్దమ్మగారూ!... యీ మాట ఆయాలే సెప్పినట్టయితే సరిపొయ్యేదిగా!...... అయితే కపోతదన్న మాట ఆవు......మరి నేకూడా సందకాడే గొడ్లని తోలకొచ్చి ఆవొచ్చేయాలకింటుంటానమ్మగారూ" ...... అని చెప్పి వెళ్ళిపోయాడు పాలవాడు...

దీపాలు పెట్టేసరికంతా తిరిగొచ్చేశారు మా అత్తగారు...

"ఆవు చూశారా!" అన్నాను ఉత్సాహం

చూలేదు .....అదెక్కడుందో వెతికేసరికే నా తాతలు దిగొచ్చేట్టున్నారు ... అదేం 'ఫారమో' ఎత్తుభారం ... యాభై ఎకరాలుంది ... అన్నిగొడ్లల్లో మన ఆవు ఎక్కడుందో ఎవర్నడిగేది!... దానికి తగినట్టు మేనేజరు రూమ్లో లేడు. మాకా వివరాలు తెలీవన్నారు — కానీపటికి ఎవడో వచ్చి "మీకు దాన్నెంబరు తెలుసా?" అని


మా హృదయపూర్వక సంక్రాంతి అభినందనలు

అందమునకు, వర్చస్సునకు,

రాజా టాల్కం పౌడర్

రాజా ఆమ్లా హెరాయిల్





MFRS: MANYAM & CO., BANGALORE-3



# చదవాలి-సుఖపడాలి

దాంపత్య జీవితంలో బలహీనులయి, నాశనమయ్యేవారి నుద్ధరించుటకు ప్రముఖ డాక్టర్లు కనుగొన్న కొన్ని అమూల్య రహస్యాలు "జీవిత రహస్యాలు" పుస్తకంలో ఉన్నాయి. ఇంకా అందులో ఒకవంతు ధాతువుకు 80 వంతుల రక్తం నష్టమవుతుందనేది అబద్ధమని ఎలా నిరూపించారు, బీజాల వదులువల్ల ఫలితాలు, వాటిలో నొప్పులువల్ల, బుడ్డ వరిబీజాలు,సుఖవ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేసుకోవడానికి కనుగొన్న మార్గాలు,కుటుంబ నియంత్రణమార్గాలు,యింకా మీ జీవితంలో వెంటనే తెలుసుకోవలసిన అన్ని సంగతులు, "జీవిత రహస్యాలు" అనే ఈ తెలుగు పుస్తకంలో వున్నాయి. వెల రు. 2-50. పోస్టు ఖర్చు ఉచితం. ఇవి క్రిందిచోటే దొరుకును. 'దేశసేవ ప్రచురణలు, అశోకనగరు. ఏలూరు, ఆంధ్రకు వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీకూ పంపబడును.





అడిగాడు. తెలుసంటూ యిరవై మూడో నెంబరు' అని చెప్పాను — మన యెద్ద నడిగాడు చెప్పాను ...... "ఆ నెంబర్ని ఎప్పుడు తోలాలీ! అన్నాడు- తక్షణం తోలమన్నాను ...... రేపు తెల్లవారేసరికి ఆ నెంబరు మనింటి దగ్గరుండాలని గట్టిగా చెప్పొచ్చాను- సరే నన్నాడు..."

పాలవా డొచ్చాడన్నాను...

"ఆ దొంగవెధవ సంగతి నాతో చెప్ప వాక ...... యీ రెండు రోజులూ ముఖం తప్పించి నే నటువెళ్ళంగానే నీదగ్గిర కల్ల బొల్లి కబుర్లు చెప్పడానికి వచ్చాడన్నమాట సిగ్గులేనివెధవ ... ఏముఖం పెట్టుకొచ్చాడు" అన్నారు మండిపడుతూ...

"వాడి అన్న కేదో జబ్బుగా వుందని—" అంటూ నేను పూర్తిచేయకముందే మా అత్త గారి త్రికాలజ్ఞానం నాకడ్డు తగిలింది.

"నాకు ముందే తెలుసే వాడీలాంటిదేదో చెప్తాడని...వాడి మాటలు నువ్వూ, నీ మొగుడూ నమ్ముతారు గనక నే అట్లాంటి కథలన్నీ చెబుతుంటాడు...నాదగ్గిర చెప్ప మను...! అందుకే నన్ను చూస్తే వాడికి చచ్చేంత భయం..."అంటూ లేచి నిలబడ్డారు మా అత్తగారు.

"అన్నట్లు తెల్లవారుఝామునే లేచి బాయిలర్ అంటించి వేణ్ణీళ్లు పెట్టాలి పాపం. నోళ్లని గొడ్డు అన్ని మైళ్ళు దూరాన్నుంచి నడిచొస్తుంది ... వేణ్ణీళ్లతో బాగా దాని కాళ్లూ, ఒళ్లూ కడగమని చెప్పాలి మన తోట వాడితో...నాలుగింటికి అలారం పెట్టు" అంటూ పెరటివైపు వెళ్లారు మా అత్తగారు.

నేను నాలుగింటికి అలారం పెట్టాను- ఈ సంగతి తెలీక ప్రొద్దున్నే 'మీటింగ్' వుందని మావారు ఆరింటికి 'కీ' యిచ్చి పెట్టారు...యీ రెండూ తెలీక మావాడు పరీక్షలకు చదువుకోడానికి రెండుగంటలకే తిప్పి పెట్టాడు...

రాత్రి రెండుగంటలకంతా అలారం గోల గోలగా కొట్టుకుంది-మంచి నిద్రవేళ... నాలుగింటికి పెడితే రెండింటికి కొట్టిం దేమిటి!...అనుకున్నాను...ఆరింటకి పెడితే పన్నెండింటికే కొడుతొంది...యీ అలా రం చెడిపోయినట్లుంది తీసి దిబ్బలో పారేయ్

# అత్తగారూ...

అన్నారు మావారు నిద్దట్లోనే...మావాడి రూములో లైటు వెలిగింది...నాకప్పుడర్థమైంది—వాడితో కూడా కూర్చుని హిందీ పాఠాల్లో సహాయం చేశాను నాలుగయిం దాకా...

తెల్లవారింది-ఆవును ఆహ్వానించడానికి అన్నీ సిద్ధం చేశారు మా అత్తగారు. పసుపు కుంకాలూ, పూలూ, పళ్లూ టెంకాయ, తాంబూలం, హారతి కర్పూరం వగైరాలతో ఆవుకోసం బయట వరండాలో కూర్చున్నాం మా అత్తగారూ, నేనూ..

పాలవాడు గేదెల్ని తోలుకొని చిన్న పెళ్లాంతో సహా వచ్చాడు...మా అత్తగారు ప్రొద్దున్నే వాడిమీద ఎక్కడ విరుచుకు పడతారోనని భయపడ్డాను.. అసలు వాడి వైపే చూళ్ళేదు... ఆవుకోసం జపం చేస్తూ తపస్సులో కూర్చున్నారు ఎవరితోనూ మాట్లాడకుండా...

ఆరయింది ... ఏడయింది ... ఎనిమిదయింది...తొమ్మిదయింది...ఆవు రాలేదు మా వారు మా అవస్థ నవ్వుకుంటూ మీటింగ్‌కు వెళ్లిపోయారు...

నిండు చూలాలు గనక ఒక వేళ నడవలేక నడుస్తొందేమోనని ఒక వైపూ, ఒక వేళ దూడను ఈని వున్నట్లయితే పచ్చి ఒంటితో యింతదూరం నడవలేక అవస్థ పడుతోందేమోనని మరోవైపు, ఇలా పరిపరి విధాల పోయింది మా అత్తగారి మనసు...

మొత్తానికి పదిగంటలయినా ఆవు రాక పోయేసరికి మా అత్తగారు మరీ కంగారుపడ సాగారు...నా ముఖం ఆమె, ఆమెముఖం నేనూ చూసుకున్నాం ప్రశ్నార్థకంగా... గేట్లో గంటల చప్పుడు వినిపించింది ...మా అత్తగారి ప్రాణం లేచొచ్చింది...

"వొచ్చినట్లుంది పదపద ముందు దానికి దృష్టి తీయాలి"...అంటూ పళ్లెంలో ఎర్ర నీళ్లు కలిపి మధ్యన కర్పూరం పెట్టి నాకిచ్చింది మా అత్తగారు...

గేటుదాటి లోపలి కొస్తూనే ఆకాశం దద్దరిల్లేట్లు ఒక్క రంకె వేసి, మేరుపర్వతంలా వచ్చి మా ముందు నిలబడ్డది ... బ్రహ్మాండమైన వృషభం...

"ఆ!..." అంటూ నోటమాట లేకుండా గుడ్లు తేలేశారు మా అత్తగారు...

పాలవాడు తలగుడ్డచాటున చచ్చేట్లు నవ్వుతున్నాడు...

వాడి పెళ్లాం గేదెలచాటున పడీపడీ నవ్వుతోంది...

నేను నవ్వాపుకుంటూ, 'ఈ ఎద్దును యే అడ్రసుకు తోలమన్నారు!' అని అడిగాను తోలుకొచ్చినవాడిని-ఒక వేళ అడ్రసు మారి వచ్చాడేమోనని...

"ఈ అడ్రసుకే నమ్మగారూ ... తెల్లారే సరికి యిరవై మూడో నెంబర్ని యీ అడ్రసుకి తోలమని మా అసిస్టెంటు మేనేజ రయ్యా చెప్పాడు ... కావాలంటే అడ్రసు చూడండి..." అంటూ చిన్న చీటీ చూపించాడు-

నిజమే...'ఇంకేం అడిగేది'...మా అత్తగారివైపు చూశాను...ఆమె కొంచెం తెప్పరిల్లి "అది కాదురా! ఇరవై మూడో నెంబరు ఆవును తోలమన్నాంగాని, అచ్చోసిన యీ ఆంబోతునా తోలమన్నా...! ఎవడ్రా ఆ తెలేని అసిస్టెంటు మేనేజరూ..." అని మా అత్తగారు తోలుకొచ్చినవాణ్ణి ఝాడిస్తుండంగానే టెలిఫోన్ వచ్చింది.

'ఫారమ్' నుంచి అసిస్టెంట్ మేనేజరే మాట్లాడాడు...

పొరపాటు జరిగిపోయిందనీ, ... ఇరవై మూడో నంబరు ఆవుకు కట్టేసేచోట ఎద్దుకు కట్టేశారనీ, ఇరవై మూడో నంబరు ఆవు అసలు చూలుగాదనీ, దానికేదో గర్భకోశంలో జబ్బువల్ల కడుపు లావయిందని డాక్టరు చెప్పాడనీ...డబ్బు వాపసు పంపిస్తున్నందుకు క్షమించాల్సిందనీ...'ఫారమ్' ఆరంభించినతర్వాత యీలాంటి పొరపాటు జరగడం ఇదే మొదటిసారి అనీ చెప్పి కట్ చేశాడు...

"గేదె అచ్చిరాలేదంటే మనకు ఆవు గూడా అచ్చిరాలేదన్నమాట-" అన్నారు మా అత్తగారు నిట్టూర్పు విడుస్తూ... ★

